# పోటీ పరీక్షల ప్రత్యేకం(ఎకానమీ)

**1. తక్కువ ఆదాయం గల దేశాలు ఎంత తలసరి ఆదాయాన్ని కలిగి ఉన్నాయి?**

ఎ. 906 డాలర్ల కంటే తక్కువ

బి. 735 డాలర్ల కంటే ఎక్కువ

సి. 9076 డాలర్ల కంటే ఎక్కువ

డి. 9076 డాలర్ల కంటే తక్కువ

**2. నవకల్పనల సిద్ధాంతాన్ని చెప్పినది ఎవరు?**

ఎ. ఎ.ఎం.కీన్స్ బి. మార్షల్

సి. షుంపీటర్ డి. రికార్డో

**3. వరల్డ్ డెవలప్‌మెంట్ రిపోర్టు 2008 ప్రకారం మనదేశ తలసరి ఆదాయం ఎంత?**

ఎ. 820 డాలర్లు బి. 680 డాలర్లు

సి. 580 డాలర్లు డి. 380 డాలర్లు

**4. మనదేశంలో వ్యవసాయంలో పనిచేసే జనాభా ఎంత శాతం?**

ఎ. 50 శాతం బి. 58 శాతం

సి. 60 శాతం డి. 70 శాతం

**5. తలసరి ఆదాయాన్ని ఏవిధంగా కనుగొంటారు?**

ఎ. జనాభా/ జాతీయాదాయం

బి. తలసరి ఆదాయం/ జనాభా

సి. జాతీయాదాయం/ తలసరి ఆదాయం

డి. జాతీయాదాయం/ జనాభా

**6. ఒక దేశం యొక్క అభివృద్ధి దేనిపై ఆధారపడుతుంది?**

ఎ. సహజ వనరులపై బి. ప్రజలపై

సి. ఆర్థికవ్యవస్థపై డి. రాజకీయాలపై

**7. జాతీయాదాయం కన్నా జనాభా అధికంగా ఉండే తలసరి ఆదాయం ఏవిధంగా ఉంటుంది?**

ఎ. పెరుగుతుంది బి. తగ్గుతుంది

సి. స్థిరం డి. అనంతం

**8. వెనుకబడిన దేశాల్లో ఉండే ఆర్థికవ్యవస్థను ఏమంటారు?**

ఎ. ద్వంద్వ ఆర్థికవ్యవస్థ బి. పెట్టుబడిదారీ వ్యవస్థ

సి. సామ్యవాద వ్యవస్థ డి. ఏదీకాదు

**9. వెనుకబడిన దేశాలు ఎదుర్కొంటున్న ఆర్థిక**

**సమస్యలు ఏవి?**

ఎ. జనాభా బి. నిరుద్యోగం

సి. మూలధనం డి. పైవన్నీ

**10. వెనుకబడిన దేశాలు 'ప్రపంచ ఆర్థికవ్యవస్థ మురికికూపాలు' అని వర్ణించిన ఆర్థికవేత్త ఎవరు?**

ఎ. కీన్స్ బి. ఎకె. కైరన్ క్రాస్

సి. జాన్ రాబిన్‌సన్ డి. మాథూర్

**11. సహజ వనరులను ఉపయోగించుకుని అభివృద్ధి చెందిన దేశం ఏది?**

ఎ. భారత్ బి. వెనిజులా

సి. రష్యా డి. మలేషియా

**12. సహజ వనరులు లేకపోయినా అభివృద్ధి చెందిన దేశం ఏది?**

ఎ. కువైట్ బి. అమెరికా

సి. ఇజ్రాయిల్ డి. ఆస్ట్రేలియా

**13. ప్రదర్శన ప్రభావాన్ని వివరించిన ఆర్థికవేత్త?**

ఎ. డూసెన్‌బెర్రి బి. షుంపీటర్

సి. ఆడమ్‌స్మిత్ డి. రాబిన్

**14. గాజు తెర ఆర్థికవ్యవస్థ అంటే ఏమిటి?**

ఎ. పేదవారు కొనే వస్తువులుగల వ్యవస్థ

బి. ధనికులు కొనే వస్తువులుగల వ్యవస్థ

సి. పేదవారు వస్తువులను చూడగలరు కానీ కొనలేరు

డి. గాజువస్తువుల ఆర్థికవ్యవస్థ

**15. ఆర్థికాభివృద్ధికి - మతానికి మధ్య సంబంధం ఉన్నదని వివరించినది?**

ఎ. నెల్సన్ బి. నాయిమన్

సి. మాక్స్‌వెబర్ డి. ఏదీకాదు

**16. అభివృద్ధి చెందుతున్న దేశాలు అంటే ఏమిటి?**

ఎ. వనరులను ఉపయోగించుకునే స్థాయిలో లేని దేశాలు

బి. వనరులను ఉపయోగించుకోవడానికి ప్రయత్నం చేస్తున్న దేశాలు

సి. అధిక తలసరి ఆదాయం కలిగిన దేశాలు

డి. అతి తక్కువ తలసరి ఆదాయం గల దేశాలు

**17. ఈ కింది వాటిలో అవస్థాపన సౌకర్యం కానిదేది?**

ఎ. రవాణా బి. ఆరోగ్య సౌకర్యాలు

సి. బ్యాంకింగ్ డి. పారిశ్రామిక రంగం

**18. ఉత్పత్తిలో వ్యవస్థాపకుడే కీలకపాత్ర పోషిస్తాడని ఎవరు పేర్కొన్నారు?**

ఎ. జోసెఫ్ షుంపీటర్ బి. మార్షల్

సి. రికార్డో డి. ఎసి.పిగూ

**19. యాజమాన్య నైపుణ్యాలను ఏవిధంగా పెంచవచ్చు?**

ఎ. ఉపాధి అవకాశాల ద్వారా

బి. సాంకేతిక పరిజ్ఞానం

సి. విద్యావకాశాలను పెంచడం

డి. 2 మరియు 3

**20. విదేశీ వ్యాపారం వస్తుసేవల మార్కెట్‌ను విస్తృతం చేయని అంశం ఏది?**

ఎ. శ్రమ విభజన బి. ప్రత్యేకీకరణ

సి. మూలధనం డి. పైవేవీకావు

**21. అభివృద్ధి చెందిన దేశాల్లో ఉండే నిరుద్యోగం ఏ రకమైనది?**

ఎ. రుతువులవారీ నిరుద్యోగిత

బి. ప్రచ్ఛన్న నిరుద్యోగిత

సి. సంఘృష్ట నిరుద్యోగిత

డి. పైవన్నీ

**22. అభివృద్ధి చెందిన దేశాల్లో ఉండే పేదరికం ఎలాంటిది?**

ఎ. నిరపేక్ష పేదరికం

బి. సంపూర్ణ పేదరికం

సి. అతి తక్కువ సాపేక్ష పేదరికం

డి. పైవేవీకావు

**23. అల్పాభివృద్ధి దేశాల అతి ముఖ్య లక్షణం ఏది?**

ఎ. సామూహిక పేదరికం

బి. తక్కువ తలసరి ఆదాయం

సి. వ్యవసాయ రంగ ప్రాధాన్యత

డి. పైవేవీ కావు

**24. ఒక దేశం ఆర్థికంగా వెనుకబడి ఉండటానికి ముఖ్యకారణం ఏమిటి?**

ఎ. మూలధన సంచయనం

బి. అధిక జనాభా

సి. సహజ వనరులు

డి. పైవేవీకావు

**25. అల్పాభివృద్ధి దేశాలు ఎలాంటి వస్తువులను దిగుమతి చేసుకుంటున్నాయి?**

ఎ. ప్రాథమిక వస్తువులు

బి. పూర్తిగా తయారైన వస్తువులను

సి. ముడి పదార్థాలు

డి. పైవేవీ కావు

**26. అల్పాభివృద్ధి దేశాల్లో అభివృద్ధికి అవరోధంగా ఉన్న సాంఘిక అంశం కానిదేది?**

ఎ. మూఢనమ్మకాలు బి. సాంఘిక అసమానతలు

సి. పొదుపురేటు తక్కువ డి. కులతత్వం

**27. ఒక వ్యక్తి యొక్క సగటు ఆదాయాన్ని ఏమంటారు?**

ఎ. జాతీయాదాయం బి. వృష్టి ఆదాయం

సి. తలసరి ఆదాయం డి. వాస్తవిక ఆదాయం

**28. ఒక దేశం యొక్క అభివృద్ధి దేనిపై ఆధారపడుతుంది?**

ఎ. సహజవనరులపై బి. ప్రజలపై

సి. ఆర్థికవ్యవస్థపై డి. రాజకీయాలపై

**29. వెనుకబడిన దేశాల్లో ఉండే ఆర్థికవ్యవస్థను ఏమంటారు?**

ఎ. ద్వైవిధ్యమున్న ఆర్థికవ్యవస్థ

బి. పెట్టుబడిదారీ వ్యవస్థ

సి. సామ్యవాద వ్యవస్థ

డి. ఏదీ కాదు

**30. ద్వైవిధ్యమున్న ఆర్థికవ్యవస్థ అంటే ఏమిటి?**

ఎ. ప్రాథమిక రంగం బి. ద్వితీయ రంగం

సి. ఆధునిక సంప్రదాయరంగం డి. ఏదీకాదు

**31. సాంకేతిక ప్రగతి వల్ల వచ్చే లాభాలూ అభివృద్ధి చెందిన దేశాలకే ఎక్కువ ఉన్నట్లు భావించినదెవరు?**

ఎ. రోస్టోవ్ బి. కాల్డర్

సి. సింగర్ డి. సర్క్స

**32. నవకల్పనలే ఆర్థికాభివృద్ధికి తోడ్పడతాయని చెప్పినవారెవరు?**

ఎ. మాల్థస్ బి. రికార్డో

సి. షుంపీటర్ డి. పైవారందరూ

**33. ఆర్థికాభివృద్ధిని సంకుచితాభివృద్ధిగా వర్ణించిన**

వారెవరు?

ఎ. ఆడమ్‌స్మిత్ బి. మార్క్స్

సి. నర్క్స్ డి. హెగెల్

34. సంఘర్షణ సౌభాగ్యానికి దారితీస్తుందని పేర్కొన్న ఆర్థికవేత్త ఎవరు?

ఎ. హెగ్గిన్ బి. మార్క్స్

సి. హెగెల్ డి. కీన్స్

35. రిజర్వు సేవ అనే శ్రమ భావనతో సంబంధమున్న వ్యక్తి ఎవరు?

ఎ. కీన్స్ బి. మార్షల్

సి. కార్ల్‌మార్క్స్ డి. నర్క్స్

36. కింది వానిలో స్థిర, చర మూలధన మొత్తాలకు గల నిష్పత్తిని తెలియజేసేది ఏది?

ఎ. సి/సి+వి బి. ఎస్/సి+వి

సి. ఎస్/బి డి. సి/వి

37. మూలధన సంచయనం దేనిపై ఆధారపడుతుంది?

ఎ. మిగులు విలువ బి. శ్రామిక విలువ

సి. లాభం రేటు డి. ఆర్గానిక్ కాంపోజిషన్ ఆఫ్

క్యాపిటల్

**38. శ్రామికుని ఉత్పాదకత పెరిగి, వేతన రేటులో మార్పు లేకపోవడం వల్ల ఏమి జరుగుతుంది?**

ఎ. శ్రామిక విలువ పెరుగుతుంది

బి. శ్రామిక విలువ తగ్గుతుంది

సి. దోపిడీ రేటు పెరుగుతుంది

డి. దోపిడీ రేటు తగ్గుతుంది

**39. మానవ సంపదను అభివృద్ధి చేసుకునేందుకు షుల్టు చెప్పిన అంశం ఏది?**

ఎ. ఆరోగ్య సదుపాయాలను అభివృద్ధి చేయాలి

బి. సాధారణ విద్య, వృత్తి విద్యలను విస్తరింపజేయాలి

సి. గ్రామ ప్రజల నిరక్షరాస్యతను తొలగించడానికి వయోజన విద్యను ప్రవేశపెట్టాలి

డి. పైవన్నీ

**40. హరడ్-డోమర్ ఆర్థికాభివృద్ధి నమూనాలో దేనికి ప్రాముఖ్యం ఇచ్చారు?**

ఎ. జనాభా బి. సహజ వనరులు

సి. ముడిపదార్థాలు డి. మూలధన సంచయనం

**41. ఏ ఉత్పత్తి పద్ధతి ద్వారా త్వరితగతిన ఆర్థికాభివృద్ధిని సాధించవచ్చు?**

ఎ. శ్రమ సాంద్రత ఉత్పత్తి పద్ధతి

బి. మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి

సి. వేతన వస్తువుల వ్యూహం

డి. పైవేవీకావు

**42. మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతికి 'సంబంధించిన' అంశం ఏది?**

ఎ. వికేంద్రీకరణకు దోహదపడుతుంది

బి. జీవన ప్రమాణరేటును పెంచుతుంది

సి. దీర్ఘకాలంలో ఉద్యోగావకాశాలను సృష్టిస్తుంది

డి. త్వరితగతిన ఆర్థికాభివృద్ధి

**43. మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి లోపం ఏమిటి?**

ఎ. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఉపయోగపడదు

బి. విదేశీ చెల్లింపుల లోటును ఏర్పరచే అవకాశం ఉంది

సి. నైపుణ్యంలేని శ్రామికులకు ఉపాధిని కల్పించదు

డి. పైవన్నీ

**44. కింది వాటిలో తప్పుగా జతకూర్చినది?**

ఎ. పేదరిక విషవలయం - రగ్నార్ నర్క్స్

బి. నవకల్పనలు - షుంపీటర్

సి. బిగ్ పుష్ సిద్ధాంతం - రొజెన్స్టీకరోడన్

డి. అసంతులిత వృద్ధి సిద్ధాంతం - హర్ష్మన్

**45. మూలధన సాంద్ర ఉత్పత్తి పద్ధతిని ఎలాంటి పరిస్థితుల్లో ఎంపిక చేసుకోవచ్చు?**

ఎ. శ్రామికులు అపరిమితంగా ఉన్నప్పుడు

బి. శ్రమ కంటే మూలధనం ప్రియంగా ఉన్నప్పుడు

సి. మూలధనం కంటే శ్రమ ప్రియంగా ఉన్నప్పుడు

డి. పొదుపురేటు తక్కువగా ఉన్నప్పుడు

సమాధానాలు :1.ఎ, 2.సి, 3.ఎ, 4.బి, 5.డి, 6.ఎ, 7.బి, 8.ఎ, 9.డి, 10.బి, 11.బి, 12.సి, 13.ఎ, 14.సి, 15.సి, 16.బి, 17.డి, 18.ఎ, 19.డి, 20.డి, 21.సి, 22.సి, 23.ఎ, 24.ఎ, 25.బి, 26.సి, 27.సి, 28.ఎ, 29.ఎ, 30.సి, 31.సి, 32.సి, 33.ఎ, 34.సి, 35.సి, 36.డి, 37.ఎ, 38.సి, 39.డి, 40.డి, 41.బి, 42.ఎ, 43.డి, 44.సి, 45.సి.